యాబై ఏండ్లకు కలిసిన పూర్వ విద్యార్థులు

గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో 1974-75 పదో తరగతి విద్యార్థుల

సూర్యాపేటటౌన్, నవంబర్ 3 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 1974-75 సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. పదో తరగతి పూర్తి చేసిన ప్రతి విద్యార్థి 65 సంవత్సరాల వయసు పూర్తి చేసిన వారే కావడం విశేషం. 73మంది విద్యార్థులు వారి జీవిత భాగస్వాములతో కలిసి హాజరు కాగా మొత్తం 175మంది విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా జయదేవ్, డాక్టర్లు మొరిశెట్టి యోగి, మోత్కూరు కృష్ణ, మొరిశెట్టి కోటేశ్వర్‌రావు, కందిబండ చంద్రశేఖర్, కట్టెకోల నర్సింహ్మాచారి, టి.నాగేశ్వర్‌రావు, వెంపటి లక్ష్మయ్య, గుండ వెంకన్న, వై.నాగేశ్వర్‌రావు, కోనం వెంకటేశ్వర్లు , పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ తన సిబ్బందితో కలసి వేడుకల్లో పాల్గొన్నారు.

10న కమ్మ సంక్షేమ సంఘం కార్తీక వనభోజనాలు

సంఘం కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

చిలుకూరు, నవంబర్ 3: ఈనెల 10న కోదాడలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే కమ్మ వారి కార్తీక మాస వన భోజన మహోత్సావాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. వనభోజనాల పోస్టర్ ను సంఘం బాధ్యులు ఆదివారం చిలుకూరులో ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ 10న కోదాడ మాజీ సర్పంచ్ యెర్నేని వెంకటరత్నంబాబు మామిడితోటలో కార్తీక వన భోజనాలు ఏర్పాటుచేసినట్లుగా తెలిపారు. కమ్మ వారందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నలజాల శ్రీనివాసరావు, సాతులూరి హనుమంతరావు, కొడారు బాబు, పొందూరి రమేష్, కొల్లు విద్యాసాగర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, నాగరాజు, శ్రీను పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్టు కార్మికులకు బీమా కల్పించాలి

- సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రాంమ్మూర్తి

కరపత్రం విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

నేరేడుచర్ల, నవంబర్ 3: ట్రాన్స్‌పోర్టు రంగంలో పని చేసే కార్మికుల కోసం రూ. 10లక్షల ప్రమాద బీమా ఏర్పాటు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రాంమ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రాన్స్‌ఫోర్టు కార్మికులు చేపట్టిన ధర్నా కరపత్రాన్ని ఆదివారం నేరేడుచర్లలో విడుదల చేసిన సందర్భంగా మాట్లాడారు. ట్రాన్స్‌పోర్టు కార్మికులపైన పోలీసులు వేధింపులు తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.12వేల ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 5న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కరీముల్లా, భాస్కర్, లారీ కార్మికులు తదితరులున్నారు.

6న పంచాయతీ కార్మికుల చలో కలెక్టరేట్

సమావేశంలో మాట్లాడుతున్న యాకూబ్

గరిడేపల్లి, నవంబర్ 3 : గ్రామ పంచాయతీ కార్మికుల కనీస వేతనాలు, సకాలంలో అందించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు షేక్ యాకుబ్ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మిక సమస్యల పరిష్కారానికి ఈనెల 6న చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం గరిడేపల్లిలో గ్రామ పంచాయితీ కార్మికుల సమావేశంలో ఈ సందర్భంగా షేక్ యాకుబ్ మాట్లాడారు. ఎన్నకల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు, ఉద్యోగ భద్రత గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండ సైదులు, బాలకృష్ణ, విశాఖ,గంగరాజు, సిద్దయ్య, గోపాలకృష్ణ, నరసింహ్, వీరబాబు పాల్గొన్నారు.

సూర్య దేవాలయంలో ప్రత్యేక పూజలు

సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి, నవంబరు 3: మండలపరిధిలోని తిమ్మాపురంలోని శ్రీ సూర్య నారాయణ స్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులు తెల్లవారుజాము నుంచి స్వామి వారిని దర్శించుకొని, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం మహాసౌరయాగం నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు సౌర ఆరాధకులు, జనార్ధన్, స్వామి, భీమ్, అంకిత్, శ్రీరామ్, పాండే, పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది : పీఆర్‌టీయూ

ఉద్యోగ విరమణ సభలో పీఆర్‌టీయూ నాయకులు

అర్వపల్లి, నవంబరు 3: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని పీఆర్ టీయూ జిల్లా నాయకులు అన్నారు. ఆదివారం 41 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలందించిన తిమ్మాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత వడ్డే రవీందర్‌రెడ్డి పదవి విరమణకార్యక్రమంలో పాల్గొని అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు (టీఎస్) జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, తంగెళ్ల జితేందర్‌రెడ్డి, నరేష్, సైదులు, పురుషోత్తం, దామోదర్‌రెడ్డి, బాలునాయక్, పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

సింగిల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించిన మంత్రులు

హుజూర్‌నగర్, నవంబర్ 3: హుజూర్‌నగర్ ఫణిగిరి గట్టు వద్ద నిర్మిస్తున్న సింగిల్ బెడ్రూం ఇండ్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి , ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణా పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి, పేదలకు ఇండ్లను పంపిణీ చేస్తామని మంత్రులు అన్నారు. సింగిల్ బెడ్రూం కాలనీలో మంత్రులు పర్యటించారు.

కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గెల్లి అర్చనారవి, వైస్ ఛైర్మన్ కోతి సంపత్‌రెడ్డి , కాంగ్రెస్ నాయకులు నాగన్న , మల్లిఖార్జున్ , ఉపేందర్ పాల్గొన్నారు.

సింగిల్ బెడ్రూం ఇండ్లను పరిశీలిస్తున్న మంత్రులు భట్టి, ఉత్తమ్, వెంకట్‌రెడ్డి

వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

వినియోగదారుల నుంచి ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్ఇ ప్రాంక్లీన్

సూర్యాపేట టౌన్, నవంబర్ 3 : విద్యుత్ వినియోగదారులు తమకు ఎలాంటి సమస్యలున్న విద్యుత్ గ్రీవెన్స్‌డేలో అధికారులకు విన్నవిస్తే వెంటనే సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడుతామని విద్యుత్ ఎస్ఇ ప్రాంక్లిన్ అన్నారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ పిరమిడ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు. ప్రతి నెల మొదటి సోమవారం ఉదయం 10గంటల నుంచి విద్యుత్ సమస్యల పరిష్కారానికి సూర్యాపేట ఎస్ఈ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే నిర్వహిస్తారన్నారు. విద్యుత్ కార్యాలయంలో వినియోగదారులు ఎప్పుడైనా వచ్చి సీఎస్సీ సెంటర్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల ప్రజలు సీఎస్సీ సెంటర్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్, ఎస్ఏఓ ఎం.సత్యనారాయణ, ఏడీఇ శ్రీనివాస్, ఏఏఓ లింగయ్య, సీఎస్‌సీ సభ్యులు మల్లేష్‌గౌడ్, నసీర్ తదితరులు ఉన్నారు.

క్రీడాకారుడుకి సత్కారం

రంజీ క్రీడాకారుడు నెమలి శ్రీనును సన్మానిస్తున్న క్రాంతినికేతన్ సంస్థ సభ్యులు

నేరేడుచర్ల, నవంబర్ 3 : హైదరాబాద్ రంజీ టీమ్‌కి సైడ్ ఆర్మ్ త్రోయర్‌గా ఎంపికై డేహరాడూన్ రాజస్థాన్ రాష్ట్రంలో కోచర్‌గా ఎంపికైన పాలకవీడు మండలం కోమటికుంటకు చెందిన నెమలి శ్రీనును ఆదివారం నేరేడుచర్లలో క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు క్రాంతికుమార్ మాట్లాడారు. చిన్నతనం నుంచి క్రికెట్ ఆటపై మక్కువతో అంచెలంచెలుగా ఎదిగే సమయంలో క్రాంతినికేతన్ సంస, పలువురి సహకారంతో క్రీడల్లో రాణించానని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, హరిప్రసాద్, సతీష్ , రామకృష్ణ, శ్రీను, సతీష్‌లు ఉన్నారు.

బంజారాల గోర్‌బోలిని మాతృభాషగా నమోదు చేయాలి

సూర్యాపేట టౌన్, నవంబర్ 3 : ఈ నెల 6నుంచి 26వరకు నిర్వహించే సమగ్ర సర్వేలో సీరియర్ నెంబర్ 10లో బంజారా ప్రజల గోర్‌బోలిని తమ మాతృభాషగా నమోదు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ భూక్యా రాజు నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రాబోయే రోజుల్లో గోర్‌బోలి భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు కంటి వైద్య శిబిరం

సూర్యాపేట టౌన్, నవంబర్ 3 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో ఈ నెల 21న నేత్ర వైద్యశిబిరం నిరహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మాక్సి శరత్ లేజర్ కంటి ఆసుపత్రి వరంగల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పెన్షన్ దారులు హెల్త్ కార్డులతో వచ్చి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

నేడు ప్రజావాణి

నూతనకల్, నవంబర్ 3: తాసీల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యాక్రమానికి అన్నీ శాఖల అధికారులు హాజరుకావాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు కోరారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

నూతనకల్, నవంబర్ 3 : ఆసరా పింఛన్దారుల పింఛన్ పెంపు కోసం ఈ నెల 26న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు శ్రీశైలం పిలుపునిచ్చారు. ఆదివారం నూతనకల్‌లో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17 నుంచి 23 వరకు అన్నీ కలెక్టరేట్ల ఎదుట రిలే నిరహార దీక్షలు చేపట్టాన్నారు. ప్రభుత్వం స్పందించక పోతే లక్షాలాది మందితో ఈ నెల 26న చలో హైదరాబాద్‌ను చేపడతామన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు విఠల్‌కుమార్, అనిల్, వాసుదేవ్, రాములు, లింగమల్లు, సైదులు తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి మార్కెట్‌కు భారీగా ధాన్యం రాక

తిరుమలగిరి నవంబర్ 2 : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు శనివారం 304 మంది రైతులు 17137 బస్తాల వరిధాన్యం తీసుక వచ్చారు. ఐఆర్ రకం క్వింటాకు గరిష్ఠంగా రూ. 2055 ,కనిష్ఠంగా 1893 ధర పలికింది. అదే విధంగా ఎస్ఎం రకం క్వింటాకు గరిష్ఠంగా రూ. 2291 ,కనిష్ఠం 1889, హెచ్‌ఎంటీ రకం క్వింటాకు గరిష్ఠం రూ.2165, కనిష్ఠం రూ.1909 కాగా, ఆర్ఎన్ఆర్ రకం క్వింటాకు గరిష్ఠం రూ. 2320 కనిష్ఠం రూ.1909 ధర పలికింది. రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని కార్యదర్శి శ్రీధర్ తెలిపారు.

డీఎస్పీ ప్లీనరీకి తరలిన నాయకులు

నాగారం, నవంబర్ 3 : హైదరాబాద్ ఆదిబట్లలో జరిగే ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) కార్యకర్తల మహా సమ్మేళనానికి నాగారం మండలం నుంచి ధర్మ సమాజ్ పార్టీ ముఖ్య నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జునమహరాజ్, కో-కన్వీనర్‌గా పేరాల పెద్ద శ్రీనివాస్, పేరాల వీరేష్, చిప్పలపల్లి అనుదీప్, మందుల సైదులు, మండల నాయకులు పేరాల ఈశ్వర్, అర్జున్, నరేష్, వెంకటేష్, దానయ్య, దిలీప్, వీరస్వామి, వెంకన్నలు పాల్గొన్నారు.

మాస్టిన్ కార్యవర్గం ఎన్నిక

సూర్యాపేటటౌన్, నవంబర్ 3 : సూర్యాపేట జిల్లా మాస్టిన్ కుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు నాగెల్లి కిష్టయ్య, రాష్ట్ర కన్వీనర్ నాగెల్లి నర్సయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక గాంధీపార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా నూతన అధ్యక్షుడిగా దర్శనం రాములు, ఉపాధ్యక్షుడిగా నాగెల్లి ప్రసాద్, ప్రధానకార్యదర్శిగా నాగెల్లి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాగెల్లి సైదులు, కార్యదర్శిగా నాగెల్లి గోపి, కోశాధికారిగా నాగెల్లి రాములు, సహాయ కార్యదర్శిగా పొన్నాల అంజి, ప్రచార కార్యదర్శిగా నాగెల్లి మురళి, కన్వీనర్‌గా బత్తిని సతీష్, గౌరవాధ్యక్షుడిగా దర్శనం లింగయ్య, దర్శనం వెంకన్న, గౌరవ సలహాదారులుగా నాగెల్లి యాదయ్య, నాగెల్లి వెంకన్న, నాగెల్లి రామారావులతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

నేవిలో ఉద్యోగం సాధించిన రిషికుమార్

రిషికుమార్‌ను సన్మానిస్తున్న తల్లిదండ్రులు,అకాడమీ బృందం

సూర్యాపేట టౌన్, నవంబర్ 3 : సూర్యాపేట హౌజింగ్‌బోర్డు కాలనీకి చెందిన వేమూరి రిషికుమార్ ఇండియన్ నేవిలో ఉద్యోగం సాధించారు. వేమూరి కొండల్‌రావు, సింధూ ల కుమారుడు రిషి కుమార్ డిఫెన్స్‌లో ఇంటర్ పూర్తి చేసిన అనంతరం నల్లగొండలోని చెందిన రామయ్య డిఫెన్స్ అకాడమీలో చేరాడు. జూలై మొదటి వారంలో జరిగిన ఆలిండియా నేవి ఎస్ఎస్ఆర్ ఎంట్రన్స్ టెస్ట్ రాయగా అక్టోబర్ 21న ఫలితాలు వెలువడ్డాయి. రిషికుమార్ ఇండియన్ నేవి సీనియర్ సెకండరీ రిక్రూట్ అయ్యారు. ఈ నెల 7నుంచి 14వరకు ఒడిసాలోని ఐఎన్ఎస్ చిల్‌కల్‌లో రిపోర్టు చేయాల్సి ఉంది. ఇండియన్ నేవికి రిషికుమార్ ఎంపిక కావడంతో రామయ్య డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ రామ య్య, తల్లిదండ్రులు, బంధువులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపల్ నగేష్, తల్లిదండ్రులు వేమూరి కొండల్‌రావు, సింధు, దారపునేని శ్రీనివాస్, కృష్ణారావు, శ్రీధర్, నాగేశ్వర్‌రావు, శ్రీనివాసాచారి తదితరులున్నారు.

పశువుల తరలింపును అడ్డుకున్న పోలీసులు

పోలీసులతో బాధితులు వాగ్వాదం

కోదాడ రూరల్, నవంబర్ 3: కోదాడ పశువుల సంత నుంచి డీసీఎం వ్యానులో తరలిస్తున్న కోడే దూడలను ఆదివారం పట్టణ పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. స్టేషన్‌కు తరలించడంపై దూడల యాజమానులు పోలీసులతో వాగ్విదానికి దిగారు. వ్యానులో మొత్తం 25 దూడలు ఉండగా 20 దూడలకు మాత్రమే అనుమతి ఉందన్నారు. మిగిలిన ఐదు దూడలను హైదరాబాద్ గోశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. దూడలను వధకు కాదని, సాదుకునేందుకు తీసుకవెళ్లుతున్నామంటు యాజమానులు పోలీసులతో వాగ్వివాదానికి దిగడంతో స్టేషన్ ఎదుట ఉద్రికత్త చోటుచేసుకుంది. దీంతో పట్టణ సీఐ టి.రాము కల్పించుకుని దూడలను గోశాలకు తరలిస్తున్నామని మీరు ఏదైన ఉంటే కోర్టు ద్వారా అనుమతి తీసుకోవాలని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

వైభవంగా మట్టపల్లి నృసింహుడి కల్యాణం

స్వామి వారికి కల్యాణం

మఠంపల్లి, నవంబర్ 3 : మండలపరిధిలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్యకల్యాణం అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీస్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి, పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మండపంలో కల్యాణం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

కార్పెంటర్స్‌కు ఉపాధి భద్రత కల్పించాలి

- బీసీ హక్కుల సాధనసమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధనుంజయనాయుడు

నేరేడుచర్ల, నవంబర్ 3 : చేతి వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న కార్పెంటర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నేరేడుచర్లలో నిర్వహించిన కార్పెంటర్స్ యూనియన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కుల వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న కార్పెంటర్లకు ఇందిరిమ్మ ఇండ్లు మంజూరు చేయలన్నారు. 50ఏళ్లు నిండిన కార్పెంటర్స్‌కు నెలకు రూ.ట5వేల పింఛన్, హెల్త్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. కార్పెంటర్స్ కార్యాలయం నిర్మాణం కోసం ప్రభుత్వస్థలం కేటాయించి రూ. 5లక్షలు ఆర్థిక సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి సుందరయ్య, లంకెలపల్లి శంకరాచారి, ఆకారపు వెంకటేశ్వర్లు, తునికిపాటి మల్లాచారి, వజ్రాల లింగాచారి, సూరోజు సీతారాములు, తునికిపాటి జగన్నాథచారి, సూరోజు వెంకటేశ్వర్లు, సీలోజు సురేంద్రచారి, శ్రీపాద శ్రీనివాసచారి, కాతోజు వెంకటచారి, నరసయ్య ఉన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న ధనుంజయ్య

బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

- మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్

ర్యాలీని ప్రారంభిస్తున్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టెజానయ్యయాదవ్,బీసీ నాయకులు

సూర్యాపేటటౌన్, నవంబర్ 3 : తెలంగాణ రాష్ట్రంలో 50శాతం నుంచి 60శాతం ఉన్న బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీర రంగాల్లో అన్యాయానికి గురవుతున్నారని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో జరిగే బీసీ గర్జన సభకు సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి వెయ్యి మందితో తరలివెళ్లారు. స్థానిక మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. గత పదేళ్లలో బీసీల రిజర్వేషన్‌లు 33 నుంచి 23శాతానికి తగ్గాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ నాయకుడు రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు బీసీల జనాభా ప్రాతిపదికన 42శాతం రిజర్వేషన్‌లు పెంచాలని, ఈడబ్ల్యూఎస్ కోటాను రద్దు చేయాలని, జీఓ 29ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు కోసం అనేక మంది బీసీ నాయకులు ప్రాణత్యాగం చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నపర్తి రాజేష్, కుంభం నాగరాజు, మీర్ అక్బర్, మాజీ సర్పంచ్ మల్లయ్య, ముక్కాల సుమన్, లింగస్వామి, వల్లాల సైదులు, ఆవుల ఆంజయ్య, కరుణాకర్, పగిళ్ళ శరత్, శోభన్, శ్రీకాంత్, లింగాల సైదులు, దోసకాయల ఫణి నాయుడు, బొమ్మగాని సైదులుగౌడ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

గరిడేపల్లి, నవంబర్ 3 : గరిడేపల్లి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984 -1985వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 40యేళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను చెప్పుకొన్నారు. పాఠశాలతో తమకు ఉన్న అనుభందాన్ని, స్నేహితుల మధ్య జరిగిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తాము నాటిన మొక్కలు 40ఏండ్ల తర్వాత పెద్ద వృక్షాలుగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని చాటుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వారికి విద్య నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు రామ్మూర్తి, రాగిరెడ్డి, అమృతారెడ్డి, పిన్నపురెడ్డి చంద్రారెడ్డి, వెంకటలక్ష్మీలతోపాటు 1984-85 పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి సాయి మందిరం వార్షికోత్సవాలు

సాయిబాబా ఆలయం

నడిగూడెం, నవంబరు 3: మండలకేంద్రంలోని షిరిడి సాయిబాబా మందిరం 23 వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైంది. ఈనెల 4న సోమవారం ఉదయం 4.30 గంటలకు బాబా వారికి మంగళస్నానం, సుప్రభాత సేవ, కాకడ హారతి, విఘ్నేశ్వర పూజలతో వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమవుతాయని షిర్డిసాయి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు రేపాల పురుషోత్తం, ఎంపీ రమణారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటల నుంచి 24 గంటల పాటు అఖండ సాయి నామ సంకీర్తన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 5న సుప్రభాత సేవ, కాకడ హారతి పంచామృతాలతో అభిషేకాలు, అనంతరం ప్రత్యేక పుష్పాలంకరణ, సహస్రనామ పూజలు, అధ్యాత్మిక సందేశాలు, సాయి సత్సంగం భజన కార్యక్రమాలు, మహా అన్నదాతలకు సత్కారం, మధ్యాహ్నం 12 గంటలకు హారతి తీర్థప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. మహా అన్నదాన ప్రసాద వితరణ నడిగూడెంలోని కొల్లు కోటయ్య మెమోరియల్ గార్డెన్ పంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ వేడుకల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని సాయి కృపకు పాత్రులు కావాలని కోరారు.

బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

గోపాల్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, నాయకులు

కోదాడటౌన్, నవంబరు 3: కోదాడ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంగిశెట్టి గోపాల్ అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి గోపాల్‌ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులకు గోపాల్‌కు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అధైర్యపడొద్దని పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, మోతే మండల నాయకుడు వెంకటేశ్వరరావు, కర్ల సుందర్‌బాబు, ఎండీ ఇమ్రాన్‌ఖాన్, కాసాని మల్లయ్యగౌడ్, సురేష్‌జానీ, గొర్రె రాజేష్, చలిగంటి వెంకట్, షేక్ మీరా, సంగిశెట్టి శివాజీ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరు : సీపీఎం

మేళ్లచెర్వు, నవంబర్ 3: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సీపీఎం నిరంతర పోరాటాలు చేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి విమర్శించారు. ఆదివారం మండలకేంద్రంలో స్వామి, పుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఉమ్మడి మేళ్లచెర్వు మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కష్టజీవుల సమస్యల పరిష్కారానికి సీపీఎం నిరంతం పోరాటాలు చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మేళ్లచెర్వు, చింతలపాలెం పార్టీ మండల కార్యదర్శులుగా వట్టెపు సైదులు, కందుల సుందరమౌళీశ్వర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాండు, వెంకటరెడ్డి, ప్రకాష్, బ్రహ్మం, హుస్సేన్, బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ : రేషన్ కార్డులు మంజూరు చేయాలి

మేళ్లచెర్వు, నవంబర్ 3 : అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామాన్యుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట వెంకన్న, రహీం, రఫీ తదితరులు ఉన్నారు.

రజక సత్రం నూతన కార్యవర్గం ఎన్నిక



రజక అన్నదాన సత్రం నూతన కమిటీ ఎన్నిక

మఠంపల్లి, నవంబర్ 3 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలోని ఐలమ్మ రజక కులస్తుల అన్నదాన సత్రం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది.

నూతన కార్యవర్గం

సత్రం నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా సట్టు నాగేశ్వరరావు, గౌరవ సలహాదారుడిగా చిలకరాజు దశరథ, పానుగోటి కోటయ్య, రేపాకుల గంగా శంకర్‌లతోపాటు అధ్యక్షుడిగా పిల్లుట్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా రేపాకుల కోటయ్య, కోశాధికారిగా దుగ్గి గురువర్మ, దాచేపల్లి నరసింహస్వామి, నిర్మల, అలవాల ఉపేందర్, ఉపాధ్యక్షులుగా చిక్కుల లింగయ్య, పానుగోటి రంగా, వెంకటేశ్వర్లు, చిత్తలూరి సునీతలతో కమిటీని ఎన్నుకున్నారు.